

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 23 | జులై | 2024 ◆ పేజీలు : 6




50 అడుగులకు చేరిన వరద ఉధృతి

మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి గోదావరి వరద

రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు


సురక్షిత ప్రాంతాలకు వరద ముంపు ప్రాంతాల ప్రజలు

# గోదావరి... పరవళ్లు...



**భద్రాచలం, జూలై 22, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడ తెరిపిలేకుండాకురుస్తున్నభారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. ఆదివారం సాయంత్రం 43 అడుగులు వద్ద మొదటి ప్రమాద హెచ్చరికనుజారీచేశారు.సోమవారంమధ్యాహ్నం 2 గంటలకు 48.10 అడుగులకు చేరు కోవడం తో రెండవప్రమాద హెచ్చరిక జారికాబడింది. 53అడుగులు దాటితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.భద్రాచలంలోస్నానఘట్టాలుకళ్యాణకట్ట నీట మునిగాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఇప్పటికే భద్రాచలం నుండి ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా చతిస్గడ్ రాష్ట్రాలకు బస్సు సర్వీసులను నిలిపివేశారు. వరద విపత్తు వల్ల ప్రజలకు ఏ నష్టం కలగకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. దుమ్ముగూడెం మండలంలో కాశీనగరం సున్నంబట్టి గ్రామాలకు చెందిన వారిని మంగవాయి బాడువ ఆశ్రమ పాఠశాలకు, చర్ల మండలంలో దండుపేట గ్రామస్తులను రాళ్లగూడెం పాఠశాలకు తరలించనున్నారు. గోదావరి మరింతగా పెరిగితే భద్రాచలం ఏజెన్సీలో జనజీవనం స్తంభించి పోనుంది.



## ఇది ప్రజాప్రభుత్వం..

# రైతు రాజ్యం

ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

ప్రాజెక్ట్ మరమ్మత్తులకు రూ.8కోట్లు కేటాయింపు

పొలాల్లో ఇసుకమేటల తొలగింపుకు ఎకారానికి రూ.10వేలు...

రాష్ట్ర రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

51 మంది ముంపు నిర్వాసితులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం

2 లో..








# మా గోడు.. పట్టించుకోండి సారు..!

ఆ గ్రామ గిరిజనుల వేడుకోలు

అనారోగ్యం వచ్చిందంటే భుజాలపై కావిడి పైన మూసుకొని రావాల్సిందే

**బూర్గంపాడు జూలై 22 ప్రజాజ్యోతి**

సారపాక పంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ కి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక ఆ గ్రామ గిరిజనలు ఇబ్బందులు పడుతున్నారు అనారోగ్యం వచ్చిందంటే కావిడి పైన రోడ్డుకు తీసుకొని రావాల్సిందే, మా గోడు పట్టించుకోండి సారు అంటూ ఆ గిరిజనులువేడుకుంటున్నారు. సంవత్సరం క్రితం ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది అయినా ఆ గ్రామానికి సరైన రోడ్డు మార్గం నేటికీ లేకపోవడంతో వాళ్లు ఆవేదన చెందుతున్నారు. గతవారం క్రితం ఓ వ్యక్తికి జ్వరం వస్తే కావిడి పై మూసుకొని రావలసిన పరిస్థితి ఏర్పడింది అదే సమయంలో సిపిఐ నాయకులు మువ్వ వెంకటేశ్వరరావు ఔదార్యం చాటుతూ తన ట్రాక్టర్ పై తీసుకెళ్లి వైద్యం చేయించారు. భద్రాచలం ఐటిడిఏ ఉన్నప్పటికీ గిరిజనులకు సరైనమార్గం చూపు లేకపోవడంగమనార్హం. వర్షాకాలంవచ్చిందంటే బురద రోడ్డు మార్గం గానీ సారపాక రావాల్సిందే. 35 సంవత్సరాల నుండి ఆ గ్రామంలో గిరిజనులు నివసిస్తున్న ఎన్నికల అప్పుడు హామీలు ఇవ్వడమే తప్ప వాటి నెరవేర్చడం లేదనేది వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. తమను పట్టించుకోండి సారు

మిగతా 2 లో...

# ఇది ప్రజాప్రభుత్వం.. రైతు రాజ్యం







**అశ్వారావు పేట, జూలై 22, ప్రజాజ్యోతి:** తెలంగాణలో ప్రజాప్రభుత్వం నడుస్తుందని, రైతు రాజుగా ఉన్న రాజ్యమని రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారీవర్షాల కారణంగా ఈ నెల 18వ తేదీ వరదఉధృతి ఒక్కసారిగా పెరగటంతో మండలంలోని గుమ్మడవల్లి గ్రామం వద్ద గల పెద్దవాగు ప్రాజెక్టు గండిపడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సోమవారం మంత్రి పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక అధికారులు వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన రైతాంగానికి ప్రజలకు జరిగిన నష్టం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఎవరు అధైర్య పడొద్దన్నారు. సుమారు 400 ఎకరాల్లో ఇసుకమేటలు వేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ ఇసుకను తొలగించుకునేందుకు రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పున ఇస్తామన్నారు. పశు సంపదకు కుడా తీవ్రంగా నష్టం వాటిలిందని, ఆవులు, గేదెలకు నష్టపోయిన యజమానికి రూ. 20వేలు ,గొర్రె, మేకలకు రూ. 3వేలు చొప్పున ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు. వరద ముంపులో ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సరైన సమయంలో గేట్లు ఎత్తి వరదను విడుదల చేసినట్లయితే.. ఇంతనష్టం వాటిల్లేది కాదని నిర్లక్ష్యంతో వ్యవహరించిన సంబంధిత అధికారులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తక్షణ సహాయం కింద రూ. 8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. స్థానిక రైతులు కొందరు ప్రాజెక్టు భూములు కబ్జా చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకురాగా సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు. మాట్లాడిన వెంటనే స్పందించి హెలికాప్టర్ సహాయంతో 41 మంది రైతు కూలీలను కాపాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనంతరం కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన సేవా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మా గోడు పట్టించుకోండి సారు



(మొదటి పేజీ తరువాయి...)

తమకు రోడ్డు మార్గం కల్పించండి సారు అంటూ అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు అదే క్రమంలో బూర్గంపాడు మండలం సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజన మహిళలకు రెండు రోజుల నుంచి ఆరోగ్యం బాగాలేక లేవలేని స్థితిలో ఉన్న మహిళను సోమవారం కావిడి పై బురదలోనే మూసుకుంటూ రోడ్డు మార్గాన తీసుకొచ్చారు. ఈ వర్షాకాలం అంతా ఇలాగే బాధపడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఆ గ్రామానికి రోడ్డు మార్గం కల్పించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### మానవత్వం చాటుకున్న ఎస్సై రాజేష్

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను కావిడి పై తీసుకొస్తున్న విషయం తెలుసుకుని బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ దగ్గరుండి 108 లో ఆస్పత్రికి పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు.. గిరిజన మహిళాకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ వైద్యులకు చరవాణి ద్వారా తెలియజేశారుఅదేవిధంగా శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజనులు ఈ వర్షాకాలం సరైన రోడ్డు మార్గం లేక కావిడి కట్టుకొని రోగిని హాస్పిటల్ కి తీసుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వారికి సరైన రోడ్డు మార్గం కల్పించే విధంగా అధికారులు దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. గోదావరి వరదలు వస్తున్న క్రమంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ విధులు పట్ల అంత బిజీగా ఉన్న అటుగా వెళుతున్న బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ ఎస్టి కాలనీ నుంచి మెయిన్ రోడ్డు కి కావిడి మీద ఆరోగ్యం బాగాలేని మహిళను తీసుకువస్తున్న గిరిజనులను చూసి ఆగి ఏమైందని విషయం తెలుసుకొని సకాలంలో స్పందించి ప్రభుత్వ డాక్టర్ తో 108 వారితో మాట్లాడి దగ్గరుండి హాస్పటల్ కి పంపించినందుకు శ్రీరాంపురం ఎస్టి కాలిని గిరిజనలు ఎస్ఐ రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య ప్రదాయిని... వెల్లుల్లి



వెల్లుల్లి (Garlic) ఒక రకం మ్యాజికల్ ఫుడ్ ఐటమ్ ..! ఒకే రకం ఆహార పదార్థంతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు (Health tips) దక్కాలంటే మీ డెయిలీ డైట్ లో వెల్లుల్లి ఉండాల్సిందే. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్ (Anti Bacterial), యాంటీ సెప్టిక్ (Antiseptic) లక్షణాలు ఉండటంవల్ల గత కొన్ని శతాబ్దాలుగా వంటల్లో ఒక భాగమైపోయింది. దీనిలో అల్లిసిన్ అనే పదార్థంతోపాటు ఫాస్ఫరస్, జింక్ , పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిలో విటమిన్ సి, కె, ఫోలేట్ , నియాసిన్ , థయామిన్ కూడా ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలేగాక సుగంధ పరిమళాలను వెదజల్లే ఈ వెల్లుల్లిని ప్రతి ఒక్కరూ తమ డెయిలీ డైట్ లో భాగం చేసుకుంటే కింది 10 రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం...

**1. గుండెకు మేలు చేస్తుంది**

ఈ భూమ్మీద ఇతర వ్యాధులతో పోల్చుకుంటే గుండె నొప్పి, గుండెపోటుతోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. అధిక రక్తపోటు అనేది ఈ తరహా అనారోగ్యాలకు ప్రధాన కారణం. వెల్లుల్లిని డెయిలీ డైట్ లో భాగం చేసుకోవడం ద్వారా రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.

**2. జీర్ణశక్తి మెరుగుపడుతుంది**

పచ్చి వెల్లుల్లిని మీ డైలీ డైట్ లో భాగం చేయడం ద్వారా జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనికి వాపును తగ్గించే లక్షణం ఉన్నది. పేగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. పచ్చి వెల్లుల్లిని డైట్ లో భాగం చేసుకోవడంవల్ల పేగుల్లోని నులి పురుగులు తొలగించబడుతాయి. కడుపులోని ప్రమాదకరమైన బ్యాక్టీరియాను కూడా వెల్లుల్లి తొలగిస్తుంది. మొత్తానికి ఉదరం ఆరోగ్యానికి పచ్చి వెల్లుల్లి తోడ్పడుతుంది.

**3. వ్యాధి నిరోధక శక్తి**

వెల్లుల్లికి వ్యాధి నిరోధకతను పెంచే లక్షణం ఉన్నది. రోజూ పచ్చి వెల్లుల్లిని మీ డైట్ లో భాగంగా తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు లాంటి సమస్యలు సాధ్యమైనంత త్వరగా తగ్గిపోతాయి. ప్రతి ఉదయం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. దీనిలోని వ్యాధినిరోధక లక్షణాల కారణంగా అంటు వ్యాధుల లాంటివి ప్రబలినప్పుడు వెల్లుల్లి రెబ్బలను ఒక దారానికి గుచ్చి పిల్లలు, పసికందుల మెడలో వేస్తారు. పిల్లలు ఆ వాసన పీల్చడం ద్వారా వ్యాధికారక వైరస్ , బ్యాక్టీరియా నశిస్తుంది.

**4. చెడు కొవ్వు నిర్మూలన**

వెల్లుల్లి డైలీ డైట్ లో భాగంగా ఉండటంవల్ల శరీరంలో చెడు కొలెస్టరాల్ తగ్గుతుంది. వెల్లుల్లికి శరీరంలోని కొవ్వుల స్థాయిలను, చెడు కొలెస్టరాల్ స్థాయిలను తగ్గించే శక్తి ఉన్నదని పలు పరిశోధనల్లో, అధ్యయనాల్లో తేలింది. కాబట్టి ఏదేమైనా వెల్లుల్లి వినియోగానికి, శరీరంలో కొవ్వుల స్థాయికి మధ్య సహసంబంధం ఏమిటో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉన్నది.

**5. సూక్ష్మజీవ నాశనిగా..**

వెల్లుల్లిలోని సూక్ష్మజీవనాశక లక్షణాలు, ముఖ్యంగా అల్లిసిన్ అనే రసాయనం కారణంగా దానికి వైరస్ లు, బ్యాక్టీరియాలతోపాటు శిలీంధ్రాల (ఫంగస్ ల)పై కూడా పోరాడే శక్తి ఉన్నట్లు ఇటీవల జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. వెల్లుల్లిలోని వివిధ రసాయనాలకు ఆరోగ్యకరమైన కణాల మీద దాడిచేసే ప్రమాదకరమైన బ్యాక్టీరియాలను నిర్మూలించే సత్తా ఉన్నదని పరిశోధకులు గుర్తించారు.

**6. నొప్పులు, వాపుల నివారణి**

వెల్లుల్లి మంచి నొప్పి నివారణిగానే కాకుండా, వాపు నివారణిగా కూడా పనిచేస్తుంది. నొప్పిగా ఉన్న కీళ్ల పైన, కండరాలపైన వెల్లుల్లి నూనెతో మర్దన చేస్తే కాసేపట్లో ఉపశమనం లభిస్తుంది. కీళ్లవాతం, నరాల సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవాళ్లకు ఆ సమస్య నుంచి బయటపడేసే దివ్యమైన ఔషధంగా వెల్లుల్లి పనిచేస్తుంది.

**7. చర్మ ఆరోగ్యం**

వెల్లుల్లిలోని యాంటీ ఆక్సిడెంట్స్ , యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలవల్ల చర్మంపై మొటిమలు, కురుపులు లాంటి వాటిని పోగొట్టే శక్తి దానికి ఉంది. ముఖంపై బ్యాక్టీరియాను నశింపజేయడం ద్వారా మొటిమలు మటుమాయం అవుతాయి. మొటిమలపై పచ్చి వెల్లుల్లి రసాన్ని రుద్దడం ద్వారా మొటిమలు తగ్గిపోతాయని ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనల్లో తేలింది. అయితే, చర్మ వ్యాధులకు చికిత్స పొందుతున్నవారు వెల్లుల్లి రసం పూసుకోవడంవల్ల చర్మం పాలిపోతుంది. అందువల్ల అలాంటివారు తమ డెర్మటాలజిస్ట్ సలహా మేరకు మాత్రమే ఇలాంటి చిట్కాను అమలు చేయాలి.

**8. క్యాన్సర్ నిరోధకం**

వెల్లుల్లిలో క్యాన్సర్ ను నిరోధించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. తరచూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా క్యాన్సర్ కణాలను విస్తరింపజేసే పదార్థాలను నశింపజేస్తుంది. ఇప్పటికే జరిగిన పరిశోధనల ద్వారా వెల్లుల్లిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని తేలింది. కానీ వెల్లుల్లి యాంటీ క్యాన్సర్ యాక్టివిటీకి సంబంధించి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నది.

**9. యాంటీ ఆక్సిడెంట్స్**

వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ విస్తారంగా ఉన్నాయి. అందుకే ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గిస్తుంది. దైహిక బాధను నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్ కు వ్యతిరేకంగా పోరాడుతుంది. వెల్లుల్లిలో 20కి పైగా పాలిఫెలోనిక్ కాంపొనెంట్స్ ఉన్నాయి. అందుకే ఇది ఫ్లావొనాయిడ్స్ , పాలీఫెనాల్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్స్ లను అధికంగా కలిగిన ఆహార పదార్థాల్లో ఒకటిగా ఉంది. యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్ , మధుమేహం, అల్జీమర్స్ , హృదయ వ్యాధులు లాంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**10. రక్తం గడ్డకట్టకుండా రక్షణ**

వెల్లుల్లికి రక్తంలో ప్లేట్ లెట్స్ స్టిక్ నెస్ ను తగ్గించి రక్తాన్ని గడ్డకట్టకుండా చేసే సామర్థ్యం ఉంది. హృదయం మంచి రక్తాన్ని దేహ భాగాలకు తీసుకెళ్లే ధమనులు పెలుసుబారకుండా వెల్లుల్లి అడ్డుకుంటుంది. రక్తనాళాలు గట్టిగా, ఇరుకుగా మారేందుకు కారణమయ్యే ప్లాక్ (ఒక రకం పాచి) ను వెల్లుల్లి నిర్మూలిస్తుంది. అందుకే ఒకే ఫుడ్ ఐటమ్ తో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే మీ డైలీ డైట్లో వెల్లుల్లిని భాగంగా చేసుకోండి.

## గోదావరి పరివాహక ప్రాంతంలో

# పర్యటించిన మంత్రి పొంగులేటి

భద్రాచలం, జూలై 22, ప్రజా జ్యోతి



అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న భద్రాచల గోదావరి పర్వాక ప్రాంతాన్ని ఈరోజు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించడం జరిగింది. లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికీ కావాల్సిన సదుపాయాలని ఏర్పాటు చేయాలని. గోదావరి నది ఒడ్డున ఎన్డిఆర్ఎఫ్ వల్లగాలు, లాంచులు నాటు పడవలను అత్యవసర పరిస్థితి కోసం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమా కాంత్, NSUI నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాహుల్ గాంధీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, బంబోతుల రాజీవ్, యూత్ నాయకులు గాడి విజయ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పేదలకు వైద్యం వద్దా.?

### డాక్టర్ల బదిలీలను నిలుపుదల చేయాలి

భద్రాచలం, జూలై 22, ప్రజా జ్యోతి



స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్కే సాల్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహాజన మహిళా సమితి జిల్లా అధ్యక్షురాలు మేకల లత పాల్గొని మాట్లాడుతూ..... భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు పేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితి కనిపించడం లేదని, పేదలకు అందుబాటులో ఉన్న ఏరియా హాస్పిటల్ లో పేదలకు వైద్యం అందించే డాక్టర్లు లేక ఇబ్బంది పడుతుంటే ఉన్న డాక్టర్లను బదిలీలు చేయడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదలు ఆరోగ్యాన్ని కొనుక్కునే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రైవేట్ ,కార్పొరేట్ వైద్యశాలకు దాసోహమైన ప్రభుత్వం పేదల వైద్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. పేద ప్రజలకు అందాల్సిన వైద్య సదుపాయాలు సక్రమంగా అందించకుండా మెడికల్ మాఫియాని ప్రోత్సహిస్తుందని అన్నారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను బదిలీ చేయడం పేదలకు వైద్యాన్ని దూరం చేయడమేనని అన్నారు. దూర ప్రాంతాల నుండి వస్తున్న పేదరోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చొరచూపకుండా అకారణంగా వైద్యులను బదిలీ చేయడం అంటే పేద రోగులను బలవంతంగా చంపడమేనని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ప్రభుత్వ వైద్యం దూరం చేయడమేనని గమనించి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భద్రాచలంలో వైద్యులను అదనంగా నియమించి బదిలీలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె సుహాసిని, కొప్పుల నాగమణి, గద్దల కృష్ణవేణి, చిప్పలపల్లి సమత, కృష్ణవేణి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మాన్యువల్ పహాణితో రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింప చేయాలి



జూలూరుపాడు, జులై 22 ప్రజాజ్యోతి;

మండల కేంద్రంలో సహకార సంఘ అధ్యక్షుడు చీమలపాటి బిక్షం ఆధ్వర్యంలో సోమవారం జూలూరుపాడు సహకార సంఘంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘంలో రుణమాఫీ పొందిన రైతుల జాబితాను విడుదల చేశారు. సహకార సంఘానికి సంబంధించి మొత్తం 3964 మంది రెండు లక్షల రూపాయల రుణమాఫీకి అర్హులుగా తేల్చారు. అందుకు 19 కోట్ల 46 లక్షల 44 వేల రూపాయలు రావాల్సి ఉంది. అందులో లక్ష రూపాయల వరకు అర్హులు 3570 మంది కాగా వారికి 14 కోట్ల 36 లక్షల 40 వేల రూపాయలు రావాల్సి ఉంది. ఈ సందర్భంగా సహకార సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ పాస్ బుక్కులు ఉన్న వారికే కాకుండా, మాన్యువల్ పహానితో రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ వర్తింపచేయాలని కనీసం పహానిలు ఉన్నవారికి కొత్త రుణాలు ఇవ్వకపోయినా గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలంటూ, ప్రభుత్వాన్ని కోరుతూ సోమవారం సహకార సంఘం అధ్యక్షుడు చీమలపాటి బిక్షం అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు గత ప్రభుత్వం, షరతులు లేకుండా రుణమాఫీ చేసిందని . ఈ ప్రాంతమంతా ఏజెన్సీ ప్రాంత రైతులు ఉంటారని చాలామందికి ఇంకా పట్టాలు రాలేదని పట్టాలు లేకపోయినా వ్యవసాయం సాగు చేస్తున్నారని అలాంటి వారినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు చీమలపాటి భిక్షం డైరెక్టర్లు ఎల్లం కి సత్యనారాయణ , చాపలమడుగు రామ్మూర్తి, పాపిని వెంకయ్య శ్రీ వెంగళరాజు. హేమ్లు ,జవహర్ ,కే రజిని, ఎ రజిని. రామారావు రజిని నరేష్ లు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమం పై పట్టింపు లేని కొండాపురం గని యాజమాన్యం

### కార్మిక వ్యక్తిగత ఫైళ్ళ కు రక్షణ కరువు ..

మణుగూరు రూరల్, జులై 22, ప్రజాజ్యోతి :

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండాపురం భూగర్భ గని ఫిట్ ఆఫీస్ జలమయంతో నిండుకుండను తలపిస్తుందని అఫీస్ పనుల కోసం వచ్చే కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొవలసివస్తుందని ఏరియా టిబిజికెయస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి తెలియచేశారు. చిన్న చినుకు పడితేనే అఫీస్ లోకి నీరు వచ్చె విధానం ఎప్పటినుంచో ఉన్నప్పటికీ దాని నియంత్రణకు గని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల నేడు వర్షం నీటి లోనే అఫీస్ పనులు నిర్వర్తించే దుస్థితి దాపురించిందని తెలిపారు..ముఖ్యంగా గని పేరిట పని చేస్తున్న వందలాది మంది కార్మికుల విలువైన జీవితాలకు సంబంధించిన వ్యక్తిగత ఫైళ్ళు అన్ని కూడ కొండాపురం ఫిట్ ఆఫీస్ నందునే ఉన్నాయని వాటిని అత్యంత భద్రతగా ఉంచవలసిన భాధ్యత గని అధికారుల పై ఉన్నప్పటికీ వాటి పై పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తూ వర్షానికి కురిసే గదిని ఆఫీసుకు కేటాయించడం దుర్మార్గమైన విధానం అన్నారు. వ్యక్తిగత ఫైళ్ళను భద్రపరిచే అంశంలో వాటి రక్షణ విషయంలో అనేక నియమ నిబంధనలు ఉన్నప్పటికీ కురుస్తున్న గదిని ఆఫీసుకు కేటాయించడం కార్మిక సంక్షేమం పట్ల గని అధికారులకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని తెలిపారు. అఫీస్ గదిలోకి అనేక మార్గాల ద్వారాల నుంచి వర్షపు నీరు చేరుతుందని దానిని వెంటనే అరికట్టి వ్యక్తిగత కార్మిక ఫైళ్లకు ముప్పు వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి వ్యక్తిగత ఫైళ్ళు వర్ష బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫైళ్ళు భద్ర పరిచేందుకు పటిష్ఠమైన అఫీస్ గదిని కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోపా తండాలో గుడుంబా స్వాధీనం

### గుడుంబాకు అలవాటు పడి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దు

### ఎస్ఐ రాణా ప్రతాప్



జూలూరుపాడు, జూలై 22, ప్రజాజ్యోతి

మండలలోని గోపాతండాలోని పలు ఇళ్లపై జూలూరుపాడు పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. జూలూరుపాడు ఎస్ఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో తండాలోని పలు ఇళ్లతో పాటు వ్యవసాయ భూముల్లో తనిఖీలు నిర్వహించి బానోత్ మంగి వద్ద నుండి ఆరు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఆమె పై కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ రాణా ప్రతాప్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబా కు అలవాటు పడి ఎంతో మంది కుటుంబాలను చిన్నాబిన్నం చేసుకొని చివరికి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తున్నట్లు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్ కానిస్టేబుల్స్ సురేష్, కృష్ణ, రామకృష్ణ, కుటుంబరావులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### – భద్రాచలం ఏరియా హాస్పిటల్ బదిలీలు నిలుపుదల చేయాలి.

### – ములకపాడు హాస్పటల్లో అదనపు డాక్టర్ ని కేటాయించాలి.

### – కారం పుల్లయ్య సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్.



భద్రాచలం, జూలై 22, ప్రజా జ్యోతి

దుమ్మగూడెం మండలం లో సిపిఎం ఆఫీస్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కారం పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో అనేక గ్రామాల్లో జ్వరాల బారిన పడుతున్నటువంటి పరిస్థితి ఉంది అని వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ వర్షాకాలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని గ్రామాలలో దోమల మందు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరుగుతున్న ఆస్పటల్ డాక్టర్స్ బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని ఇది ఏజెన్సీ ప్రాంతం వర్షాలు వలన గోదారులు వచ్చి అనేక రోగాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఈ ఏజెన్సీ ప్రాంతంలో అర్థం చేసుకునేటటువంటి డాక్టర్స్ లేకపోతే అనేక ఇబ్బందులకు గురయ్యేటటువంటి పరిస్థితి ఉంటుందని ప్రభుత్వానికి అధికారులకు సూచన చేశారు, దుమ్ముగూడెం మండలంలో ములకపాడు ఆస్పటల్ లో ఒకరే డాక్టర్ ఉండడం వలన వచ్చిన పేషెంట్లు డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అందుకనే అదనపు డాక్టర్ ని ఆ ఇతర స్టాప్ సిబ్బంది కూడా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా గోదావరి ముంపు ప్రాంతాలకు పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొమరం చంటి, సరియం నాగేశ్వరరావు, మడకం మహేంద్ర నాథ్, సుబ్బారావు, సోంది సత్తిబాబు, రామమ్మ , విజయ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశ పెట్టే బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులను మంజూరు చేయాలి




**జూలూరుపాడు, జులై 22 ప్రజాజ్యోతి**

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 2025 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రవేశ పెట్టే బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని, కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు జరగాలని మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా విద్యకు సరైన నిధులు ఇవ్వ లేదని ఈ బడ్జెట్ లోనైనా విద్యకు అధికంగా నిధులు కేటాయించాలని తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని, ఐఐటీ, ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు తెలంగాణ లో ఏర్పాటు చేయాలని విభజన చట్టం లో ఉన్న ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని ఈ బడ్జెట్లో విభజన చట్టంలో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించాలని తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే మొదటి బడ్జెట్లో విద్యకు 30% కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉంది కాబట్టి సిఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ లో విద్యకు అధిక ప్రాధాన్యాత ఇచ్చి రాష్ట్రంలోని యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచే విధంగా, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసే విధంగా నిధుల కేటాయింపు జరగాలని, రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో మూడవ తరగతి వరకు విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని ఈ నిర్ణయం వల్ల బీజేపీ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రాష్ట్రంలో అమలు చేసినట్లు అవుతుందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కేజీ విద్య లేకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా నర్సరీ ఎల్కేజీ విద్యార్థులు ప్రైవేట్ వాటిల్లో చేరుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో కేజీ విద్య ప్రారంభించాల్సింది పోయి అంగన్వాడి కేంద్రాల్లోనే మూడవ తరగతి వరకు విద్య చదువుకొని తర్వాత ప్రభుత్వ పాఠశాలలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బిజెపి తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా లోపాల పుట్ట అని ఈ జాతీయ విద్యా విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకించిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని గుగులోత్ వంశి డిమాండ్ చేశారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

**ఇల్లందు, జులై 22, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థలో జియం (సేఫ్టీ) కార్పొరేట్ గురువయ్య ఈనెలలో పదవి విరమణ చేయనున్నందున సోమవారం ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్, అధికారులు శాలువా పుష్ప గుచ్ఛం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జీయం (సేఫ్టీ) గురువయ్య సింగరేణి సంస్థ నందు వివిధ హోదాలలో పని చేసిశారని, ఐటి అప్లికేషన్స్ పునరుద్ధరణ చేయుటకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రాజెక్ట్ ప్లానింగ్, రిసోర్స్ డెవలప్మెంట్, జియం (సేఫ్టీ) కార్పొరేట్ నందు విధులు నిర్వహిస్తూ తన మార్క్ ను కొనసాగించారని తెలిపారు. సంస్థ నందు ఫాటల్ ప్రమాదాలను నిర్మూలించేందుకు నూతన విధానాలతో ఉద్యోగుల భద్రతకు కొత్త కొత్త సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న వారు సింగరేణి సంస్థ నందు సుదీర్ఘకాలం జియం (సేఫ్టీ) కార్పొరేట్ గా అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందరని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ శివ శంకర్, డిజియం (సివిల్) రవికుమార్, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, పూర్ణ చందర్, మధు బాబు, మహేష్, యూసఫ్, క్రిస్టఫర్, పవన్, నాగేశ్వర రావు, శివకుమార్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూళ్లలో కంప్యూటర్ విద్యను పున: ప్రారంభించాలి

### ప్రభుత్వ బడిలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్యను నేర్పించాలి..



**జూలూరుపాడు, జులై 22, ప్రజాజ్యోతి;**

జూలూరుపాడు మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య ప్రవేశ పెట్టాలని ఎంఈఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దెబ్బెందుల సాయి కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నేర్పించే దాంట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. 2008 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ హై స్కూల్ బడిలో చదువుకునే ప్రతి పేద విద్యార్థికి కంప్యూటర్ విద్యను అందించాలని, ప్రతి పాఠశాలకు 11 కంప్యూటర్ల చొప్పున ఇచ్చిందని శిక్షణ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని నియమించిందని, ఈ వ్యవహారం అంతా ఒక కాంట్రాక్ట సంస్థకు అప్పజెప్పారని అన్నారు. 2008 నుంచి 2013 వరకు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కాంట్రాక్టు సంస్థ 2013 వరకు ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందించారని అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంప్యూటర్ విద్య ఊసే లేదని అన్నారు. నిర్వహణలో లేని కారణంగా కంప్యూటర్లన్నీ తుప్పు పట్టి బూజు పట్టి పోయాయని పనిచేయడం లేదని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడం లేదని ఇది అత్యంత దుర్మార్గం అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఎంబీసీ మైనారిటీ ఓసీల్లోని నిరుపేదలు అధిక సంఖ్యలో ఉంటారని ఆ కుటుంబాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని ఆ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సోయి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం వస్తుందని అన్నారు. కాబట్టి ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ప్రభుత్వ హై స్కూల్ పాఠశాలకి 50 కంప్యూటర్ లను ఇవ్వాలని శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వమే నియమించాలని ఈ బాధ్యత మొత్తం కాంట్రాక్టు సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. పాడైపోయిన కంప్యూటర్లను తక్షణమే బాగు చేయాలని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల పవన్ కుమార్ మాదిగ, దిబ్బెందుల సాయికిరణ్, చాపల మడుగు చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి



**జూలూరుపాడు, జూలై 22, ప్రజాజ్యోతి;**

రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలో వివిధ గ్రామాల్లో ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాటోత్ కృష్ణ మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న, ముస్కి, కాచనపల్లి, ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు . చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. జూలూరుపాడు అన్నారు పాడు, వీరభద్రపురం, గుండ్లరేవు తదితర గ్రామాల్లో సంతాప కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు గుగులోత్ రామచందర్, మండల నాయకులు జవహర్లాల్, తాటి నరసింహ రావు, లింగాల వీరభద్రం, మండ్రాజుల కృష్ణయ్య, వీరు, ఎల్లం కృష్ణయ్య, దొడ్డ కృష్ణయ్య, తాటి రోహిణి, తోటకూరి నరేష్, జగదీష్, కల్తి శేఖర్, ఇరపరాజు, పైదా వెంకటేశ్వర్లు, బానోత్ ధన్వంతరావు, గుమ్మడిదల నాగభూషణం, బొల్లం లక్ష్మయ్య, వాంకుడోత్ శరత్, బాలకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలం, జూలై 22, ప్రజా జ్యోతి**

### - మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రంగారెడ్డి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు K. రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భద్రాచలం పార్టీ కార్యాలయంలో ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం K. రంగారెడ్డి, కల్పన. మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని వారు అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్కి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని



రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు పాటు భారత విప్లవోద్యమంలో ప్రజల కోసం ముఖ్యంగా రైతులు ఆదివాసీలు ఇతర పేదల కోసం అనేక త్యాగం చేశారని, ఈ క్రమంలో ఆయన నమ్మిన సిద్ధాంతం పాటుపడ్డారు . సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు మునిగాల శివ ప్రశాంత్, కుమారి, కొట్టక్క , మహేశ్వరి పాల్గొన్నారు.

# భద్రాచలంలో పొంగులేటి పర్యటన-సమీక్ష





**భద్రాచలం, జూలై 22, ప్రజాజ్యోతి**

భద్రాచలం వద్ద గోదావరి 55 అడుగులకు వచ్చే అవకాశం ఉన్నందున ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలపై భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఏ ఎస్ పి అంకిత్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదం అనేది చెప్పి రాదని నిరంతరంగా వర్షాలు కురవడం వల్ల గోదావరికి పైన ఉన్నటువంటి నదుల నుంచి వరద ప్రభావం పెరిగిందని, ప్రవాహానికి తగినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉన్నట్లు ఆయన అన్నారు. అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతర సేవలో నిమగ్నమై ఉన్నట్లు ఆయన వివరించారు. ప్రజల సంరక్షణ బాధ్యత, నిబద్ధత ప్రభుత్వంపై ఉందని ఆ ప్రకారమే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్ మరమ్మత్తులు నిర్వహించి మోటార్ల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు మురుగునీరు తొలగిస్తున్నామని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడానికి మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అలాగే వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలకు వైద్యం సౌకర్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని, అన్ని గ్రామాలలో సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నామని విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. వరద ప్రభావిత సమస్యాత్మక ముంపు గ్రామాలు 111 ఉన్నాయని, ఆ గ్రామాలను ఏడు సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్లో మొబైల్ దాలు పర్యవేక్షణ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. పునరావాస కేంద్రాలలో ఉండే ప్రజలకు ఆరోగ్యంతో పాటు పౌష్టికరమైన ఆహారం, మంచి నీరు, మరియు శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పునరావాస కేంద్రానికి ప్రజలను తరలించడానికి ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించామని, వరద బాధితుల నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సమస్యాత్మక గ్రామాలలో మురుగునీరు నిలువ ఉన్నచోట క్లోరినేషన్ మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, అలాగే దోమలు ప్రబలకుండ వైద్య శాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, గర్భిణీస్త్రీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల చదువు పాడు కాకుండా టీచర్లు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశించారు. శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ముంపునకు గురి అయ్యే గ్రామాలలోని ప్రజలకు పునరావాస కేంద్రంలాలలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, పిఓ, ఎస్పి, ఇతర శాఖల అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. వరద తాకిడికి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తే ప్రజలు దాటకుండా చూడాలని అక్కడ తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది 24 గంటలు కాపలా కాయాలని, ప్రజలు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో క్రిమి కీటకాలు విషపూరితమైన పాములు సంచరిస్తూ ఉంటాయని ఎవరికి ప్రాణహాని కలగకుండా చూడాలని అలాగే గ్రామాలలోని పశువులకు కూడా ప్రాణహాని కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టి వాతావరణం ప్రశాంతత చేకూరే వరకు అనగా సెప్టెంబర్ మొదటి వారం వరకు అధికారులు కానీ సిబ్బంది కానీ ఎవరు సెలవులు పెట్టకూడదని అందరూ స్థానికంగా ఉండి వారికి అప్పగించిన పనులను బాధ్యతగా చేయాలని ఆయన అన్నారు. అంతకు ముందు కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాన్ని అనంతరం గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువ వస్తున్నందున కూనవరం నుండి వచ్చే వాహనాలను ప్రజలను భద్రాచలం రాకుండా చూడాలని ఏఎస్పీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ సిఇ వెంకటేశ్వర్లు, ఈ ఈ రాంప్రసాద్ ,మరియు సి డబ్ల్యూ సి అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక వర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ

**కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి ..**

**సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు ....**

**గుర్తింపు సంఘం నియామక పత్రం వెంటనే ఇవ్వాలి ..**



**కొత్తగూడెం, జూలై 22, ప్రజాజ్యోతి;**

సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని ఏఐటియూసి నాయకులు డిమాండ్. సోమవారం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి ) కేంద్రకమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు మాట్లాడారు.. బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ నాటి నైజాం సర్కార్లో తీసుకువచ్చిన చట్టాన్ని అమలు చేస్తూ గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గును సింగరేణి సంస్థకే అప్పగించాలన్నారు . సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు గుర్తింపు నియామక పత్రం ఇవ్వకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కంపెనీలో దందాలు చేస్తూ అనేక రకాల కార్యకలాపాలు చేస్తున్న వారిపై ఎటువంటి విజిలెన్స్ చర్యలు చేపట్టడం లేదు ఎందుకని అన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రావలసినటువంటి ప్రమోషన్లను త్వరితగతిన ఇవ్వాలన్నారు. సింగరేణిలో సరిపడా సూపర్వైజర్ స్టాఫ్ లేనందున కార్మికులపై భారం పడుతోందని దీనివల్ల అనేక రకాల మైనింగ్ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల హైదరాబాదులోని సంస్థ ఆఫీసు నందు జరిగిన సేఫ్టీ పార్ట మీటింగ్ లో డీజీఎంఎస్ సైతం సూపర్వైజర్ల భర్తీకి అంగీకరించిందని తెలిపారు. సంస్థ నందు పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులకు రావలసినటువంటి జీతాలు నిర్ణీత సమయంలో కాంట్రాక్టుల వద్ద నుండి సంస్థ ఇప్పించాలని సింగరేణిలో పనిచేస్తున్న కన్వెన్షన్ డ్రైవర్ల వద్ద నుండి 12% మినహాయించవలసిన పిఎఫ్ ను 24 శాతం గా మినహాయిస్తున్నారని దీనిపై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు రావలసినటువంటి లాభాల వాటాను వెంటనే సంస్థ ప్రకటించాలని, సంస్థ లాభాల్లో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను ఇవ్వాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కార్పొరేట్ వైద్య షాలా యాజమాన్యం కార్మికుల వద్ద నుండి డబ్బు తీసుకొని వైద్యం చేస్తున్నారని, ఇటువంటి వైద్యశాలపై సంస్థ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రావలసినటువంటి ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యంతో కార్మికులకు కార్మిక సంఘాలకు అనేక రకాల అన్యాయం జరుగుతుందన్నారు. సంస్థ ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా కార్మికుల పక్షాన నిలబడి కార్మిక బాగోగుల్లో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్, కార్యదర్శి రమణ మూర్తి నాయకులు జక్కుల గట్టయ్య, కె. రాములు, కిష్టఫర్ , సముద్రాల శీను, సుధాకర్, రాము, సందెబోయిన శ్రీనివాస్ ,సావటి స్వామి, ఉర్సు శివ దర్శన్ ,బండారి మల్లయ్య, ఈ. అనిల్ ,సురేందర్ ,బొట్ల లక్ష్మణ్ వసంత మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**టేకులపల్లి, జూలై 22, ప్రజాజ్యోతి:**

కళ్యాణ లక్ష్మీ చెక్కులను సోమవారం మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లో గల రైతు వేదికలో ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల శ్రేయస్సు కోసం పని చేసే ప్రభుత్వమన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా ప్రజలకు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇల్లందు నియోజకవర్గం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి బానోత్ మౌనిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఎంపీపీ భూక్య మౌనిక, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షలతో బేంబేలెత్తుతున్న ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలి

**ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**సామాజిక సేవకులు కర్నే బాబురావు**



**మణుగూరు, జూలై 22, ప్రజా జ్యోతి:**

భారీ వర్షాలతో బేంబేలెత్తుతున్న మణుగూరు ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలనీ వరద ముంపును నివారించాలనీ కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన కి మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు వినతి పత్రం అందజేశారు. భారీ వర్షాలు అంటేనే మణుగూరు ప్రజల గుండెజారి గల్లంతవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న కుండ పోత వర్షాలకు మణుగూరు తో పాటు పినపాక నియోజకవర్గం కూడా అతలాకుతలం అవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మణుగూరుకు వరద ముంపును నివారించాలని ప్రజలకు భరోసా ఇవ్వాలని రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని బాబురావు కోరినట్లు తెలిపారు. బాబురావు ఇచ్చిన ఫిర్యాదుని మేడం నిశితంగా పరిశీలించి సంబంధిత ఇరిగేషన్ డిఈ అధికారులకీ ఆదేశాలు చేస్తూ బ్రిడ్జి లు, కాలువలు ఏ విధంగా ఉన్నాయో చూసి మూడు రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల చాకలి ఐలమ్మ నగర్ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయనీ చినుకు పడితే చాలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం సరిగ్గా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితి అయినా 108 అంబులెన్స్ రావడానికి కూడా దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, వరదల సందర్భంగా ఇండ్లు ముంపుకు గురై మణుగూరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి విషయాన్ని అతనపు కలెక్టర్ విద్యా చందన మేడం గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు, పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీటి కాలువలు (డ్రైనేజీలు) సరిగ్గా లేక వరద నీరు అంతా ఇళ్లల్లో కి చేరి దుర్వాసన వస్తుందన్నారు. దోమలు కూడా ప్రబలుతున్నాయన్నారు. దానికి తోడు వీధి లైట్లు లేక గ్రామాలు అన్ని చిమ్మ చీకటిలో ఉన్నాయన్నారు. సంవత్సరం ఎంతో ఓపికగా విని పరిష్కారానికి క్రింది అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల అదనపు కలెక్టర్ విద్యా చందన కి కర్నే బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

